
# ఆహా ఏమి నా భాగ్యమూ!

వసుంధర

రాజమౌళి తెలుగువాడే కానీ ఉద్యోగరీత్యా చాలా ఏళ్లుగా ఉత్తరాదిలోవున్నాడు. రిటైరవ్వగానే అమెరికాలో వున్న ఇద్దరు పిల్లల దగ్గరా చెరో మూణ్ణెల్లూ వుండి- ఇటీవలే ఇండియాకి తిరిగొచ్చి మా పక్కింట్లో అద్దెకుంటున్నారు ఆయనా, భార్య! విజయవాడకు దగ్గర్లోని స్వగ్రామంలో స్వంతి ల్లుంది. కానీ మెడికల్ ఫెసిలిటీస్ బాగుంటాయని భాగ్యనగరానికి వచ్చారు. ఇక్కడే ఇల్లు కొనుక్కొని స్థిరపడిపోతారు. లేదూ స్వగ్రామానికి వెళ్లిపోతారు.



తాత్కాలికంగా రాజమౌళిగారి అవసరాలు చూడ్డం, మాకాలనీలో ముఖ్యుల ఇళ్లకాయన్ను తీసుకెళ్లి పరిచయం చేయడం-నాకు బాధ్యత చేశారు నాన్న, రాజమౌళికి మంచి పరిచయాలున్నాయని ఆయన మాకుపయోగపడతాడనీ ఆయన నమ్మకం. సాధారణంగా నాన్న అంచనా తప్పదు. అలా మూడు వారాలు గడిచేక- రాజమౌళి నాతో, ''మేము పూర్తిగా నీమీద ఆధారపడ్డం బాగోలేదోయ్. దగ్గర్లో అవసరపడే చోట్లన్నీ నాకోసారి పరిచయం చేయ్''అన్నాడు.

భాగ్యనగరంలో పుట్టి పెరిగిన నాకు ఊరంతా కొట్టిన పిండి. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి కాల్‌సెంటర్ జాబ్ ట్రయల్స్‌లో వున్న నాకు ఇలా కొందర్ని వూళ్లో తిప్పడమే డ్యూటీగా వుంటోంది.

ఒక పూటంతా నేను, రాజమౌళి ఆటోలు మారుతూ దగ్గర్లోని బస్టాప్, ఆటో స్టాండూ, బ్యాంకూ, థియేటర్లూ, రకరకాల దుకాణాలూ, కాఫీ హోటళ్లు వగైరాలన్నీ చూసాం.

రాజమౌళి చిత్రమైన మనిషి. చాదస్తం మోతాదు కూడా ఎక్కువే.

ముందుగా ఆటో ఎక్కి బ్యాంకు వెళ్లాం. రాజమౌళి ఆ ఆటోవాలని- ఆటో చాలా పాతదనీ, కిరసనాయిలు కలిపిన పెట్రోలుతో నడుస్తోందనీ అభ్యంతరం పెట్టి పొల్యూషన్ చెక్ చేయించమన్నాడు. ఆటోవాలా చిరాకుపడి, ''ఇది భాగ్యనగరం. ఇక్కడ ఆటోలిలాగే వుంటాయి. నడుస్తాయి. దిక్కున్న చోట చెప్పుకో'' అన్నాడు.

రాజమౌళి ఏమాత్రం చిన్నబుచ్చుకోలేదు. ఆటో దిగేక, ''నేను మర్యాదగా అన్నదానికి నువ్వూ మర్యాదగా బదులిస్తే బాగుండేది'' అంటూ ఆటోవాలాకి డబ్బులిచ్చాడు.

''నువిక్కడకి కొత్తా? ఇది భాగ్యనగరం. ఇక్కడిలా మాట్లాడ్డమే మర్యాద'' అన్నాడు ఆటోవాలి.

''పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనిపిస్తుంది.'' అని తనలో తను గొణుక్కోవడం వినిపించింది. ఆయనా, నేను బ్యాంకులో ప్రవేశించాం.

రాజమౌళి ఒక కౌంటర్ వద్దకెళ్లి తన అకౌంట్ వివరాలుచెప్పి-అది ట్రాన్స్‌ఫర్ అయి వచ్చిందా? అనడిగాడు. కౌంటర్లోని వ్యక్తి వెంటనే తన చూపుడు వేలితో మరోవైపు చూపించాడు. మేమిద్దరం ఆ కౌంటర్‌కెడితే ఆయన మళ్లీ మేమొచ్చిన వైపు చూపించాడు.

''ఆయనే మమ్మల్నిక్కడకి పంపించాడు''అన్నాడు రాజమౌళి.

''ఆయనేమిటీ - నేను చూపిస్తున్నది దాన్ని'' అన్నాడు. కౌంటర్ వ్యక్తి మోటుగా అతడి గొంతులోని మొరటుతనాన్ని

బట్టి- దాన్ని అంటే అక్కడో మహిళ వుంటుందని ఊహించం. కానీ ఆ హాలు మధ్య ఆయన చూపించిన చోట చీర ఆరేసినట్లు ఓ పెద్ద గుడ్డ వ్రేలాడుతోంది. దాని మీద తాటికాయలంత అక్షరాలతో, ''కంప్యూటీకరణ జరుగుతోంది. వినియోగదారులు కొద్ది రోజులు ఓపికతో మాకు సహకరించాలి-మేనేజర్'' అని రాసి వుంది. మేనేజర్ అన్న పదం కింద ఎప్పటిదో ఓ తేదీ వుంది.

పాపం-ఇందాకటాయనా దాన్నే చూపించాడు. మేమే అపార్థం చేసుకుని మరో కౌంటర్‌కెళ్లాం.

రాజమౌళి ఆ అక్షరాలు చదివి, ''అక్కడ వేసిన తేదీ రెండు నెలల క్రితంది. మీరేమో కొద్ది రోజులని రాసారు. కాబట్టి మా సహకారానికి టైమైపోయింది'' అన్నాడు.

''ఉత్తినే వేలాడదీసి వుంచడానికి అదేమన్నా డెకరేషన్ పీసా... కంప్యూటీకరణ ఇంకా ఔతూనే వుంది. మరి కొన్ని రోజులుండవా.. ఏం మనిషివయ్యా నువ్వు? రోజులంటే ఒకటో రెండో కాదు. తొంభయ్యో వందో కూడా కావచ్చు''కసిరాడు కౌంటర్లో వ్యక్తి.

''ఇంకా నయం అక్కడ రోజులకు బదులు నెలలు అని రాయలేదు'' గొణిగాడు రాజమౌళి.

''ఏమిటీ-వెటకారమా? ఈ సీట్లో కూర్చుంటే తెలిసేవి మా పాట్లు. నా రిటైర్మెంటుకింకో నాలుగు నెలలుంది. మా బ్యాంకు వాళ్లు నన్ను కంప్యూటర్ నేర్చుకోమంటున్నారు. లేదా ట్రాన్స్‌ఫరంటారు'' గొణిగాడా వ్యక్తి.

''బాబూ మీ ఇబ్బంది మీ ఒక్కరిదే. కానీ మీవల్ల మాలాంటి వాళ్లు చాలా మంది ఇబ్బంది పడకూడదని మరిచిపోకూడదు.'' మందలించాడు రాజమౌళి.

''నాకు తెలిసి నా వల్ల ఇబ్బంది కూడా నీకొక్కడికే'' నిర్లక్ష్యంగా అన్నాడతడు.

రాజమౌళి శాంతంగానే తనూ సంబోధన మార్చి ''చూడు బాబూ!నేషనలైజ్డ్ బ్యాంకులో పని చేస్తున్నావు. కస్టమర్స్‌కి మర్యాదిచ్చి పుచ్చుకోవాలి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే నీకే నష్టం. అసలే రిటైర్మెంటుకి దగ్గరలో వున్నానంటున్నావు'' అంటూ హెచ్చరించాడు.

ఆయన దూరంగా వున్న ఓ రూం చూపించి ''అందులో మా మేనేజరున్నాడు. వెళ్లి ఫిర్యాదు చేసుకో'' అన్నాడు.

రాజమౌళి ఫిర్యాదు చేయలేదు. ఇద్దరం బ్యాంకులోంచి బయటకొచ్చి ఓ ఆటో ఎక్కాం. ఆటోవాలా ట్రాఫిక్ రూల్స్ పాటించడం లేదని రాజమౌళి అతడికి క్లాస్ తీసుకొన్నాడు. అతడు కూడా చేతనైతే ఫిర్యాదు చేసుకోమని మొరటుగా చెప్పాడు.

తర్వాత రాజమౌళిని నేనెరిగిన యాదయ్య దగ్గరకు తీసుకెళ్లాను. అతడు రోడ్డుపక్కన బండి మీద పళ్లు తెచ్చి అమ్ముతాడు. బత్తాయిపళ్లు ఒక్కొక్కటి పది రూపాయలని తెలుసుకొని

'' ఇచ్చే రేటేమైనా వుందా?'' అన్నాడు రాజమౌళి.

''రేటెప్పుడూ ఇచ్చేదే చెబుతామండి. ఇవ్వని రేటనేదొటుంటుందని నాకు తెలియదండీ'' అన్నాడు యాదయ్య.

''పది రూపాయలకు నాలుగిస్తావా?'' అన్నాడు రాజమౌళి వెంటనే.

యాదయ్యకు కోపమొచ్చి, ''అదేమడగడం? కొనే బేరమేనా?'' అన్నాడు.

'' ఇవ్వని రేటంటే తెలియదన్నావు. ఇప్పుడు తెలిసినట్లుందే?'' అన్నాడు రాజమౌళి. యాదయ్య తన వంక తెల్లబోయి చూస్తే, ''అవసరమై నేను పళ్లు కొంటున్నాను. బ్రతుకుతెరువు కోసం నువ్వు పళ్లమ్ముతున్నావు. మాట్లాడేటప్పుడు చూపించాల్సింది తెలివి కాదు మర్యాద''అంటూ హితబోధ చేసాడాయన.

యాదయ్యకు ఉక్రోషమొచ్చినట్లుంది, ''మా గొప్ప బేరం దొరికింది. పళ్లు కొనడానికొచ్చి మర్యాద నేర్పుతున్నాడు. ఇష్టమైతే కొను లేకుంటే లేదు'' అన్నాడు.

''ఇలా మాట్లాడితే ఎవరైనా నీ మీద ఫిర్యాదు చెయొచ్చు. ఇలా రోడ్డుపక్కన పళ్లమ్మడానికి నీకు లైసెన్సుందనుకోను. నోటి మంచితనం లేకపోతే నష్టపోతావు జాగ్రత్త!'' హెచ్చరించాడాయన.

''ఇచ్చేచోట ఇచ్చుకున్నాకే ఇక్కడ బండి పెట్టాను. నా సంగతటుంచి నీ సంగతి చూసుకో. నేనైతే మా శేఖరం బాబు తీసుకొచ్చాడని వూరుకొన్నాను. కానీ అడక్కుండా సలహాలిస్తే ఎవరైనా మక్కెలిరగదన్నగలరు జాగ్రత్త'' కసిగా అన్నాడు యాదయ్య.

''మనం సాటి పౌరులకు హాని తలపెట్టడం తప్పేమో కానీ- మనకు తెలిసిన నిజాలు చెప్పడం తప్పనుకోను. అప్పటి బోఫోర్సు నుంచి ఆ మధ్య తెహల్కా నుంచి, ఇటీవల సెక్సు సిడీల దాకా మీడియా బయటపెట్టిన ఒక్క నేరానికైనా శిక్ష పడిందా? అలాగని నిరుత్సాహపడి మీడియా ప్రజల ముందు తమకు తెలిసిన నిజాల్నుంచడం మానేసిందా? చదువుకున్నందుకు మనబోటిగాళ్లం-సాటి మనిషికి ఉపయోగపడడంలో మీడియాను ఆదర్శంగా తీసుకోవాలని నా అభిప్రాయం. వుయ్ షుడ్ బీ దీ కాన్షన్స్ కీపర్స్ ఫర్ అవర్ ఫెలో బీయింగ్స్''

తర్వాత ఓ హోటలుకెళ్లాం. డబ్బెక్కువిచ్చినా సరే ఇడ్లీకిచ్చిన అల్లం చట్నీ ఉప్మాకివ్వనన్నాడు సర్వర్ - అదీ మొరటుగా. రాజమౌళి అతనికీ క్లాసు తీసుకొన్నాడు.

అలా అన్ని చోట్లా కాకపోయినా... చాలా చోట్ల రాజమౌళి ఎవరో ఒకరితో గొడవ పడుతూనే వున్నాడు. ఇలాంటి అనుభవాలు నాకు సాధారణమే. కానీ నేనెప్పుడూ అవతలివాడికి రాజమౌళిలా మర్యాదివ్వలేదు.

రాజమౌళి ఓ గుడిలో పూజారికి క్లాసు తీసుకొన్నాక, ''మంచి పార్కేదైనా చూపించు. కాసేపు కూర్చుని ఇంటికెళదాం'' అన్నాడు నాతో.

''సార్- ఇంతవరకూ మీరెక్కడా ఏమీ కొనలేదు'' గుర్తు చేసానాయనకు.

''మా ఇంట్లో కొనేది నా భార్య. డబ్బిచ్చేది నేను. ఈ రోజుకి జస్ట్ సర్వే- అంతే!'' అన్నాడాయన.

పార్కులో ఓ చోట కూర్చున్నాక, ''వచ్చినప్పటి నుంచి చూస్తున్నాను. ఈ వూళ్లో మర్యాద తక్కువయ్యా! కారణమేమిటంటావ్''అన్నాడాయన.

''అలాగంటారేమిటి సార్?భాగ్యనగరం మర్యాదకు పెట్టింది పేరు'' అన్నాను.

''ఏమో - నేను దేశవిదేశాలు చూసాను. ఉత్తరాదిలో పిల్లలు పెద్దలు కనపడితే రెండుచేతులూ జోడించి నోరారా నమస్తే అంటారు. దగ్గర బంధువులకైతే నడిరోడ్డు మీద కూడా పాదాభివందనం చేస్తారు. అమెరికాలో అపరిచితులు కూడా ఎన్నాళ్ల నుంచో తెలిసినట్లు నవ్వుతూ పలకరించి ఎలా వున్నావని అడుగుతారు. ఇక్కడేమో పిల్లలు చేతులు జోడించరు. ఏ చాక్లెటైనా ఇస్తే అచ్చి వున్నట్లు తీసుకుని థాంక్స్ అయినా చెప్పకుండా వెళ్లిపోతారు. పిల్లలూ పెద్దలూ కూడా ఎరిగున్నవాళ్లు బయట కనిపిస్తే అతి కష్టం మీద ఓ చిరునవ్వు చిందిస్తారు''

నేను భాగ్యనగర వాసినని గర్వంగా చెప్పుకుంటాను. అందుకని ఆయన మాటలకు అభ్యంతరం పెట్టాలనుకున్నాను. కానీ ఆయన చెప్పిన లక్షణాలే చిన్నప్పటి నుంచీ నాకూ వున్నాయని స్ఫురించి గతుక్కుమన్నాను. మరి నేనూ మర్యాద తెలియనివాణ్ణేనా?

''అంకుల్ మర్యాద అంటే దణ్ణం పెట్టడమూ, చిరునవ్వుతో పలకరించడమూ మాత్రమేకాదు. ఈరోజేవో చేదు అనుభవాలయ్యాయని ఇది జనరలైజ్ చెయ్యడం న్యాయం కాదు. అన్ని రోజులూ ఒకేలా వుండవు'' అన్నాను.

''ఏదో మాటవరసకన్నా కానీ నాకేం దణ్ణాల మీద మోజులేదయ్యా- పోనీ మాటమర్యాదైనా వుండాలంటావా?'' అడిగేడాయన.

అప్పుడు నా తెలివంతా వుపయోగించి ''చిప్పలోన పడిన చినుకు ముత్యంబయ్యే, నీట బడిన చినుకు నీట గలిసె'' అన్నాడు వేమన మీరు అడ్డమైన వాళ్ల దగ్గరా మీ మాటను వృథా చేస్తున్నారు కాదంటారా? అన్నాను కాస్త చనువుగా.

''నీకు అడ్డమైన వాళ్లు ఎవరో తెలియదు. కానీ నాకు నా చుట్టూ వున్న ప్రతి మనిషీ అతడు బిచ్చగాడైనా సరే సాటి పౌరుడే!''అన్నాడు రాజమౌళి.

దెబ్బతిన్నాను. ఎలాగో తమాయించుకొని ''అలా అనుకున్నా ప్రయోజనం లేని చోట ఆదర్శాలు వల్లిస్తే అది బూడిదలో పన్నీరు పోయడమే కదా సార్?'' అన్నాను.

''మనం సాటి పౌరులకు హాని తలపెట్టడం తప్పేమో కానీ- మనకు తెలిసిన నిజాలు చెప్పడం తప్పనుకోను. అప్పటి బోఫోర్సు నుంచి ఆ మధ్య తెహల్కా నుంచి, ఇటీవల సెక్సు సిడీల దాకా మీడియా బయటపెట్టిన ఒక్క నేరానికైనా శిక్ష పడిందా? అలాగని నిరుత్సాహపడి మీడియా ప్రజల ముందు తమకు తెలిసిన నిజాల్నుంచడం మానేసిందా? చదువుకున్నందుకు మనబోటిగాళ్లం-సాటి మనిషికి ఉపయోగపడడంలో మీడియాను ఆదర్శంగా తీసుకోవాలని నా అభిప్రాయం. వుయ్ షుడ్ బీ దీ కాన్షన్స్ కీపర్స్ ఫర్ అవర్ ఫెలో బీయింగ్స్'' అన్నాడు రాజమౌళి.

వెర్రి వేయి విధాలు. అంటే ఇదేనని మనసులో అనుకున్నాను. పైకి మాత్రం ''చేతనైతే చెప్పాల్సిన వాళ్లకు చెప్పాల్సిన విధంగా బుద్ధి చెప్పాలనుకుంటాను. లేకుంటే నోరు మూసుకొని వూరుకొంటాను. అదీ నా పద్ధతి అన్నాను.

''నాకుచేతకాక కాదయ్యా! నా కనెక్షన్సు చాలా పెద్దవి. అత్యవసరమైతే తప్ప ఉపయోగించుకోవడం నాకిష్టముండదు'' అన్నాడు రాజమౌళి.

''కాయ్'' అనుకున్నాను మనసులో. కనెక్షన్సున్న